
పోలీసు పరేడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్


ప్రసంగిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

కలెక్టర్ అరుణ్‌బాబు
అట్టహాసంగా గణతంత్ర వేడుకలు
ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
అలరించిన విద్యార్థుల నృత్యాలు


గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్


జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

## 62 మంది జిల్లా అధికారులకు పురస్కారాలు

జిల్లాస్థాయిలో 62మంది అధికారులను ఉత్తమ సేవకులుగా గుర్తించి, కలెక్టర్ అరుణ్ బాబు ప్రశంసాపత్రాలతో సన్మానించారు. డివిజన్, మండలం, గ్రామస్థాయిలో ఉత్తమ సేవకులుగా 450 మందిని ఎంపిక చేసి, ప్రశంసాపత్రాలు అందించారు.

# జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం




భరతమాతకు జేజేలు

పుట్టపర్తి, జనవరి 26: జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. జిల్లా కేంద్రం పరిధిలోని శిరసాని పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయగీతాన్ని ఆలపించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి, సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ప్రగతిని వివరించారు. ఉచిత సేవల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మూడోస్థానం దక్కిందని కలెక్టర్ తెలిపారు. సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలు ఉచితంగా అందించామన్నారు. జిల్లావ్యాప్తంగా 5,80,173 సేవా వినతులు రాగా, వందశాతం పరిష్కారం చూపడం ద్వారా రాష్ట్రంలో మూడో స్థానం దక్కిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని 2.41 లక్షలమంది కూలీలకు 70 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. వలసలు వెల్లకుండా అడిగిన వారందరికీ పనులు కల్పించామన్నారు.

### ఆకట్టుకున్న శకటాలు

జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓటు ప్రాధాన్యత, సీప్ అవగాహన శకటం ఆకట్టుకుంది, ఆడుదాం ఆంధ్రా శకటం, గృహనిర్మాణ శాఖ, ఉపాధి పథకం, పంచాయతీ రాజ్, భూ రీసర్వే, పౌరసరఫరాలు, విద్యాశాఖ, అగ్నిమాపక, పరిశ్రమలు, పశుసంవర్ధక, జలజీవన్ మిషన్ శకటాలను ప్రదర్శించారు. అగ్నిమాపక శాఖ అధికారులు అగ్ని ప్రమాదాలు, జాగ్రత్తలపై డెమో నిర్వహించారు. మొదటిస్థానంలో రెవెన్యూ శకటం, రెండోస్థానంలో పంచాయతీ రాజ్, మూడోస్థానంలో విద్యాశాఖ శకటం నిలిచాయి. శకటాల అధికారులను కలెక్టర్ అభినందించి, ప్రశంసాపత్రాలు అందించారు. పోలీసు జాగిలాలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.


ఆకట్టుకున్న శకటం..


అగ్నిమాపక విన్యాసం


విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

### అలరించిన నృత్యాలు

గణతంత్ర వేడుకల్లో పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ధర్మవరం జీవన జ్యోతి పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతానికి, బుక్కపట్నం కేజీబీవీ విద్యార్థినుల జానపద నృత్యం, గోరంట్ల గిరిజన పాఠశాల విద్యార్థుల లంబాడీ నృత్యం, బుక్కపట్నం డైట్ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

### ఆకట్టుకున్న పుంగనూరు ఆవులు

చూడడానికి చిన్నవైనా పుంగనూరు ఆవులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. గోరంట్ల మండలంలోని కొండ్రెడ్డిపల్లికి చెందిన రైతు శేఖర్‌రెడ్డి పుంగనూరు ఆవులను గణతంత్ర వేడుకలకు తీసుకొచ్చారు. పాడిరైతు ఆవు విశిష్టత, పాల ప్రాముఖ్యతను వివరించారు.


పాల్గొన్న మాజీ మంత్రి పల్లె


కలెక్టర్‌కు పూలబుట్ట అందిస్తున్న జాగిలం



## బీసీల నుంచి ఆవిర్భవించిన పార్టీ టీడీపీ

జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి

మడకశిర టౌన్, జనవరి 26: బీసీ కులాల నుంచి ఆవిర్భవించిన పార్టీ టీడీపీ అని జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి అన్నారు. శుక్రవారం పట్టణంలోని యాదవ కల్యాణ మండపంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీకే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందనీ, అన్నిప్రాంతాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఓ అనకొండ అనీ, అవినీతికి, రాక్షస పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ ప్రభుత్వం మారిందన్నారు. తన ఓటమిని ముందే ఒప్పుకుని జగన్ ఇన్‌చార్జిలను మారుస్తున్నారన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. బీసీ సబ్‌ప్లాన్ నిధులు రూ.34వేలకోట్లను మళ్లించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. బీసీలు, మైనారిటీలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చంద్రబాబుతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమన్నారనను. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బీసీల సంక్షేమానికి నాలుగున్నరేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. బీసీలందరూ ఏకమై వైసీపీని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు 1500 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. వాల్మీకి సర్కిల్ నుంచి యాదవ కల్యాణ మండపం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య పాల్గొన్నారు.

## బైక్ రైడర్ల హల్‌చల్

కొండపై బైకర్ బోల్తా


గాయపడ్డ దినేష్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

పెనుకొండ టౌన్, జనవరి 26 : లక్ష్మీనరసింహస్వామి కొండపై బైక్ రైడర్లు హల్‌చల్ చేశారు. శుక్రవారం బెంగళూరు నుంచి వందలాది మంది రైడర్లు లాంగ్‌డ్రైవ్ కోసం పెనుకొండ కొండకు వచ్చారు. ఈ క్రమంలో నూతనంగా వేసిన రోడ్డుపై ప్రమాదకర విన్యాసాలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి రైడర్లు హల్‌చల్ చేశారు. దినేష్ అనే రైడర్ ప్రమాదవశాత్తు మలుపువద్ద వాహనాన్ని అదుపుచేయలేక డివైడర్‌ను ఢీకొని గాయపడ్డాడు. వెంటనే అతడిని బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. ఇంత జరుగుతున్నా అటువైపు పోలీసులు కన్నెత్తి చూడలేదు.

## ముగ్గురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

పుట్టపర్తి, జనవరి 26: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లాలో ముగ్గురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఆ శాఖ కమిషనర్ నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ధర్మవరం మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న గుంటూరు జిల్లా తెనాలికి బదిలీ అయ్యారు. ధర్మవరం కమిషనర్‌గా మండిపేట నుంచి రవికుమార్ రానున్నారు. హిందూపురం కమిషనర్ ప్రమోద్‌కుమార్‌ను కడపజిల్లా జమ్మలమడుగుకు బదిలీ చేశారు. అయితే హిందూపురానికి తిరిగి ఎవరినీ కేటాయించలేదు. పుట్టపర్తి ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉన్న రాంభూపాల్‌రెడ్డిని గుంటూరుజిల్లా రేపల్లెకు బదిలీ చేశారు. ఒంగోలు అర్బన్ అథారిటీ ఏఓగా పని చేస్తున్న అంజయ్య పుట్టపర్తి కమిషనర్‌గా నియమించారు. హిందూపురం కమిషనర్‌ను బదిలీ చేయొద్దని ఆ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఉన్నతస్థాయిలో ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

## జగన్‌కు ఓటమి కళ్ల ముందే కనిపిస్తోంది

పరిటాల శ్రీరామ్

ధర్మవరం, జనవరి 26: నిన్నటి వరకు ప్రతిపక్షాలను నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి తనను ఎవరూ ఏం చేయలేరనీ, వెంట్రుక కూడా పీకలేరన్న సీఎం జగన్‌రెడ్డికి ఓటమి కళ్ల ముందే కనిపిస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. పార్టీ స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ డబ్బుతో ఒక చానల్ ఇంటర్వ్యూ చేయించుకున్న సీఎం జగన్ తన ఓటమి భయాన్ని బయటపెట్టారన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఆగ్రహావేశాలను గుర్తించి తాను తప్పుకోమంటే సంతోషంగా దిగిపోతానంటూ జగన్ మాట్లాడుతున్నారన్నారు. రూ.10లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి, రాష్ట్రాన్నే కాకుండా ప్రజలను అప్పులపాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఉద్యోగులకు వేతనాలివ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తెచ్చాడని మండిపడ్డారు. రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు మాత్రమే కాపాడగలరని ప్రజలు నమ్ముతున్నారన్నారు.


ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీతార అప్సర

## పురంలో అప్సరారాణి

హిందూపురం పట్టణంలో శుక్రవారం సినీ నటి అప్సరారాణి సందడి చేశారు. రైల్వే రోడ్డులో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆమెతో ఫొటోలు దిగడానికి యువత ఎగబడ్డారు.- హిందూపురం

## శ్రీధర్‌రెడ్డికి టిక్కెట్ ఇస్తే ఓడిస్తాం

కమీషన్లు ఇచ్చే వారికే ప్రాధాన్యం
అసమ్మతి నాయకుల ఆవేదన
వైసీపీని నమ్ముకున్న శ్రేణులకు విలువేదీ?
ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా సమావేశం

పుట్టపర్తి, జనవరి26(ఆంధ్రజ్యోతి): పుట్టపర్తి సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తే కచ్చితంగా ఓడిస్తామని వైసీపీ అసమ్మతి నేతలు.. అధిష్టానాన్ని హెచ్చరించారు. శుక్రవారం పుట్టపర్తి రైల్వేస్టేషన్ సమీపంలోని వ్యవసాయ తోటలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి వ్యతిరేకంగా నియోజక వర్గంలో ఆరు మండలాలకు చెందిన వైసీపీ అసమ్మతి నేతలు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఎమ్మెల్యేపై తిరుబావుటా ఎగురవేశారు. వైసీపీ అసమ్మతి నేతలు మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసి, బ్యానర్ కట్టి కేసులు పెట్టించుకున్న నేతలు, కార్యకర్తలను ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పక్కన పెట్టి ఖద్దరు వేసుకుని కార్లలో వచ్చి కమీషన్లు ఇచ్చే వారిని వెనకేసుకుని తిరుగుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎమ్మెల్యే సొంత మండలం నల్లమాడ పంచాయతీలో 52 సర్వే నంబరులో 509 పట్టాలు ఇచ్చారనీ, ఒక్క ఇళ్లయినా కట్టారా అని స్థానికంగా లేకుండా బెంగళూరు, హైదరాబాద్‌లో ఉంటూ చుట్టపు చూపుగా నియోజకవర్గానికి వచ్చి వెళ్తున్నారని ప్రజలు, పార్టీ శ్రేణులు తమ సమస్యలు ఎవరికి ఎప్పుకోవాలని ప్రశ్నించారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలంటే పీఏ కేశవరెడ్డిని కలవాల్సి వస్తోందన్న ఆవేదన నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త, నాయకుడిలో ఆవేదన ఉందన్నారు. షాడో ఎమ్మెల్యేగా పీఏ కేశవరెడ్డి వ్యవహరిస్తూ పార్టీ శ్రేణులకు విలువలేకుండా చేశారని మండిపడ్డారు. పార్టీ కోసం భూములు అమ్ముకుని అప్పులపాలయ్యామని వాపోయారు. ఎమ్మెల్యే వెంట నిలిచిన నాయకులను గాలికొదిలేశారన్నారు. నియోజకవర్గంలో పార్టీనేతలు, క్యాడర్.. ప్రశ్నించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద పెద్దారెడ్డి కాలనీలో పేద మాజీ మావోయిస్టుల కుటుంబాలకు ఇవ్వాల్సిన ఇంటి పట్టాలను ఎమ్మెల్యే తన కార్యాలయంలో పనిచేసి వెంట ఉన్నా నాయకులకు 15 మంది ఇళ్ల పట్టాలు ఇప్పించారన్నారు. ఎమ్మెల్యే కార్యాలంలో పనిచేసే వారికి నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు ఇవ్వాల్సిన పట్టాలను అడ్డంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని వ్యతిరేకిస్తోందన్నారు. తమ మాట పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా మళ్లీ శ్రీధర్‌రెడ్డినే బరిలోకి దింపితే ఓడిస్తామని హెచ్చరించారు. స్థానికంగా ప్రజలకు పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉండే నేతకు వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. శ్రీధర్‌రెడ్డికి మళ్లీ అవకాశం ఇస్తే సహకరించే ప్రసక్తేలేదని ఇప్పటికే టిక్కెట్ ఆశిస్తున్న వైసీపీ నేతలు సోమశేఖర్‌రెడ్డి, పాముదుర్తి ఇంద్రజిత్‌రెడ్డి మూడు రోజుల కిందట పుట్టపర్తి విమానాశ్రయంలో సీఎం జగన్ ముందే తేగేసి చెప్పారు. తాజాగా అసమ్మతి నేతలు సమావేశం కావడం గమనార్హం. సమావేశంలో అమడగూరు మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, నల్లమాడ నరేంద్రరెడ్డి, కొత్తచెరువు వైసీపీ నేత సాలమ్మగారి శివ, ఆరు మండలాల నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశమైన అసమ్మతి నేతలు, కార్యకర్తలు

## అనంతలో..



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అనంతపురం ఆర్డీఓ వెంకటేష్

# పురస్కారాల చిత్రమాలిక

అనంతపురం టౌన్/పుట్టపర్తిరూరల్, జనవరి 26: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా కేంద్రాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్లు గౌతమి, అరుణ్‌బాబు పురస్కారాలు అందజేశారు. ఈ ప్రదానోత్సవం సందడిగా సాగింది. పురస్కారాలు అందుకున్న జిల్లా అధికారుల వివరాలివీ..



రాణి సుస్మిత, కళ్యాణదుర్గం ఆర్డీఓ | శ్రీనివాస్‌రెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ | గురుస్వామి శెట్టి, డీపీఆర్ఓ | రూప్లానాయక్, సర్వే శాఖ అధికారి | అశోక్‌కుమార్, స్టాటిస్టికల్ అధికారి | మధుసూదన్ రావు, ఎస్సీ వెల్ఫేర్ జేడీ | కుష్బూకొఠారి, బీసీ వెల్ఫేర్ డీడీ | వీర్రాజు, ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్

శోభారాణి, జిల్లా సివిల్‌సప్లై అధికారి | ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ అధికారి | సుబ్రమణ్యం, పశుసంవర్థక శాఖ జేడీ | నరసింహారెడ్డి, హౌసింగ్ అధికారి | శ్రీదేవి, ఐసీడీఎస్ పీడీ | రవిశంకర్, ఎన్ఐసీ అధికారి | నాగేశ్వరరెడ్డి, పర్యాటక అధికారి | కిశోర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ | సతిరాజా, ఎల్‌డీఎం | ఫిరోజ్‌ఖాన్, ఏపీఎంఐపీ పీడీ | విజయలక్ష్మి, మెప్మా పీడీ

దేశేనాయక్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ | భాగ్యరాజ్, పంచాయతీరాజ్ ఎస్ఈ | ఇషాన్ బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ | విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | పుణ్యవతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ | భాస్కర్, తహసీల్దార్, ఎన్నికల విభాగం | ఆంజినేయులు, డీటీ, కలెక్టరేట్ | సోమశేఖర్, డీటీ కలెక్టరేట్ | సంజీవరెడ్డి, కలెక్టర్ సీసీ | మురళీ, గన్‌మెన్ | ఉషారాణి, తహసీల్దార్, గార్లదిన్నె

విజయభాస్కర్, ఏఎస్పీ | సుకుమార్ బాబు | వెంకటేష్ యాదవ్ | బీమేశ్వర | విశ్వనాథ్ చౌదరి | హమీద్ ఖాన్ | సైఫుల్లా | మధుసూదన్ రావు | సురేష్ | రవిప్రకాష్ | చంద్రశేఖర్

ప్రసన్నకుమార్ | పాండవ | జయరాం | అక్రమ్‌బాషా | ప్రవీణ్‌కుమార్ | భరత్ రాజు | విజయభాస్కర్‌రెడ్డి, ఏఎస్పీ అడ్మిన్ | రామకృష్ణ సెబ్ ఏఎస్పీ | ధరణి కిషోర్ త్రీటౌన్ సీఐ | జావెద్ బాషా టూటౌన్ ఎస్ఐ | నాగమధు ఫోర్త్ టౌన్ ఎస్ఐ

నరేంద్రరెడ్డి విడపనకల్లు సీఐ | రామకృష్ణారెడ్డి అనంత రూరల్ సీఐ | ప్రవీణ్, అనంత రూరల్ ఎస్ఐ | రాఘవేంద్ర రెడ్డి విడపనకల్లు ఎస్ఐ | మునీర్ అహ్మద్ రాప్తాడు ఎస్ఐ | ప్రవీణ్‌కుమార్ ఉరవకొండ సీఐ | హనుమంతు ఏఎస్పీ | హరినాథ్, కళ్యాణదుర్గం సీఐ | శంకర్‌రెడ్డి, యాడికి సీఐ | ఇందిర, స్పెషల్ బ్రాంచ్ సీఐ | జాకీర్ హుసేన్ స్పెషల్ బ్రాంచ్ సీఐ

వెంకటకృష్ణ స్పెషల్‌బ్రాంచ్ ఎస్ఐ | అల్లాబకాష్ స్పెషల్‌బ్రాంచ్ ఎస్ఐ | జీటీ నాయుడు సీసీఎస్ సీఐ | నాగరాజు సీసీఎస్ ఎస్ఐ | దేవానంద్ సీఐ | రాముడు ఏఆర్ ఆర్ఐ | జాకీర్ హుసేన్ సైబర్‌సెల్ సీఐ | రవి, ఏడీఏ అనంతపురం | సోమశేఖర్ ఏఓ గార్లదిన్నె | నాగవేణి, ప్రిన్సిపాల్, కేజీబీవీ, బీకేఎస్ | నవీన్‌కుమార్ వైద్య కళాశాల ప్రొఫెసర్

నాగరత్నమ్మ ఏడీ వైద్య కళాశాల | సాయి ప్రసాద్ సీఐ | రాణీ సీనియర్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ | కుళ్లాయిస్వామి వార్డెన్ బొమ్మనహళ్ | వెంకటేశ్, వార్డెన్ తాడిపత్రి | సురేష్ నాయుడు ఆర్టీఓ అనంతపురం | సూర్యనారాయణరెడ్డి పీఆర్ఓ | అప్సరి ఆఫీస్ సబార్డినేట్, డీపీఆర్ఓ ఆఫీస్ | కమల్, టెక్నీషియన్ డీపీఆర్ఓ ఆఫీస్ | భీమేశ్వర ప్రసాద్ ట్రాన్స్‌కో డీఈ | నాగరాజు ఏపీఓ | సత్యనారాయణ హెచ్‌సీ, ఎస్‌బీ

## పుట్టపర్తిలో..



వంశీకృష్ణ, ఆర్డీఓ, కదిరి | రమేష్‌రెడ్డి, ఆర్డీఓ, ధర్మవరం | భాగ్యరేఖ, ఆర్డీఓ, పుట్టపర్తి | కొండయ్య, డీఆర్వో



కలెక్టర్‌ను ప్రశంసాపత్రం అందుకుంటున్న పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్



ఎస్వీ కృష్ణారెడ్డి, జిల్లా వైద్యాధికారి | శ్యామల, డీఎఫ్ఓ, సోషల్ ఫారెస్టు | పద్మమ్మ, జాయింట్ డైరక్టర్, సెరికల్చర్ | సుదర్శన్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి | చంద్రశేఖర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి | సుబ్బారావు, జిల్లా వ్యవసాయాధికారి

విజయ్‌కుమార్, డీపీఓ | నరసయ్య, డీఆర్‌డీఏ పీడీ | మోహన్‌రామ్, గిరిజన సంక్షేమాధికారి | నిర్మలాజ్యోతి, బీసీ సంక్షేమాధికారి | లక్ష్మీకుమారి, పీడీ, ఐసీడీఎస్ | వెంకటనారాయణ, హౌసింగ్ అధికారి | మీనాక్షి, డీఈఓ

చాంద్‌బాషా, పరిశ్రమల అధికారి | కరుణసాగర్‌రెడ్డి, ట్రాన్స్‌పోర్టు అధికారి | నాగేశ్వరరెడ్డి, టూరిజం అధికారి | వేలాయుధం, డీపీఆర్ఓ | హేమంత్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి | రషీద్‌ఖాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

శివారెడ్డి, జిల్లా నోడల్ అధికారి | రవీంద్రనాథ్ రెడ్డి, డీఎఫ్ఓ | సంజీవప్ప, ఈఈ, ట్రాన్స్‌కో | చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్యశాఖాధికారి | విజయ్‌ప్రసాద్, డ్వామా పీడీ | అశ్వర్థనారాయణనాయక్, డీఎస్ఓ

నరసింహమూర్తి డీపీఈఓ | సూర్యనారాయణ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ | క్రిష్ణకుమారి, జిల్లా రిజిస్ట్రార్ | నాగమల్లిక జిల్లా ట్రెజరీ అధికారి | మధుసూదన్, ప్రజారవాణా అధికారి | ప్రమోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ హిందూపురం

# మళ్లీ మీరే రావాలన్నా.. చంద్రన్నా..!

- రద్దయిన పథకాలు పునరుద్ధరించాలి
- జిల్లా అభివృద్ధితో పాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా బీజం వేయాలి
- నిరుద్యోగ యువత ఉపాధి ఆశలు చిగురించేలా చేయాలి
- కరువు నేలలో జలాలు పారించాలి
- కరువు రైతుల ఆశలు చిగురింపజేయాలి
- నేడు ఉరవకొండలో చంద్రబాబు రా... కదలిరా బహిరంగ సభ



**అనంతపురం, జనవరి26 (ఆంధ్రజ్యోతి) :** చంద్రన్నా... మళ్లీ మీరే రావాలన్నా... కరువు జిల్లా ప్రజానీకం ఆశలు చిగురించేలా పాలన అందించాలి. మాట తప్పని... మడమ తిప్పని వంశం మాదంటూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముంచేశాడు. జిల్లా మనవడినంటూ నమ్మించి మోసం చేశాడు. వైసీపీ నాలుగున్నరేళ్లకుపైబడిన పాలనలో కరువు జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు. బటన్ నొక్కుడు తప్పా... జిల్లాకు చేసిన ప్రయోజనం శూన్యం. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు తేలేదు. వ్యవసాయమే కరువు జిల్లా రైతాంగానికి జీవనాధారం. సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిండా నిర్లక్ష్యం చూపారు. జిల్లా రైతాంగంపై పడిన ఆ ప్రభావం ఇప్పటికీ రైతన్నను కోలుకోని దెబ్బతీసింది. ఇప్పటి వరకూ పెండింగ్ ప్రాజెక్టులకుగానీ, రిజర్వాయర్లకుగానీ ఒక్క పైసా నిధులు విడుదల చేయలేదు. జిల్లాకు అనేకసార్లు ముఖ్యమంత్రి హోదాలో వచ్చిన జగన్ బటన్ నొక్కడం... విపక్షాలపై అక్కసు వెళ్లగక్కడంతోనే సరిపెట్టాడుగానీ... కరువు జిల్లాకిచ్చిన హామీల అమలుపై నోరు తెరవలేదు. హంద్రీనీవా కాలువను విస్తరించి 10 వేల క్యూసెక్కులకు నీటి సామర్థ్యాన్ని పెంచుతానని ప్రతిపక్ష నేతగానే కాకుండా... అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి హోదాలోనూ మాటిచ్చి తప్పారు. హెచ్ఎల్సీ ఆధునీకరణను అటకెక్కించారు. ఒక్క గంపెడు మట్టి తీయలేకపోయారు. పేరూరు, భైరవానితిప్ప, ఉంతకల్లు రిజర్వాయర్లను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మళ్లీ మీరే రావాలని ఎందుకంటున్నామంటే...? టీడీపీ ఐదేళ్ల పాలనలోనే జిల్లాలో అనేక ప్రాజెక్టులు పురుడు పోసుకున్నాయి. జలకళను సంతరించుకున్నాయి. ఆఘమేఘాల మీద జీడిపల్లి రిజర్వాయర్‌కు హంద్రీనీవా ద్వారా నీటిని తెప్పించడంతోనే కియా పరిశ్రమ వచ్చిందన్నది జిల్లా ప్రజానీకానికి ఎరుకే. ఆ పరిశ్రమ రాకతో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించింది. నిరుద్యోగ యువతలో ఆశలు నింపారు. రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడితో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఒక్క పరిశ్రమ స్థాపించలేకపోవడంతో నిరుద్యోగ యువత ఆశలు అడియాశలయ్యాయి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న పరిస్థితులు కరువు జిల్లాలో లేకపోలేదు. అలాంటి నిరుద్యోగ యువత ఆశలు చిగురించేలా పరిశ్రమలు తీసుకురావాల్సిన బాధ్యత చంద్రన్నపై ఉందన్నది కరువు జిల్లా ప్రజానీకం నమ్మకం. నాడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల జీవనప్రమాణాల పెంపునకు బీజం వేశారు. వైసీపీ ప్రభుత్వం ఆ పథకాలన్నింటిని రద్దు చేయడంతో ఆ వర్గాలు డీలాపడ్డాయి. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అని వైసీపీ ప్రభుత్వం చెప్పుకోవడమే తప్పా... ఆ వర్గాలకు మేలు చేసిన దాఖలాలు దాదాపుగా లేవనే చెప్పాలి. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లు అలంకార ప్రాయంగా మారాయి. ఆ కార్పొరేషన్లకు ఒక్క పైసా నిధులిచ్చిన పరిస్థితులు లేవు. టీడీపీ హయాంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా రూ. వేలకోట్లు రుణాలు పొందిన ఆ వర్గాలు ఉపాధి మార్గాలకు బాటలు వేశాయి. తద్వారా ఆ వర్గాల్లో జీవన ప్రమాణాలు పెరిగాయి. ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు పెంపులో భాగంగా సబ్సిడీలతో ఇథియోస్, ఇన్నోవా కార్లు ఇచ్చారు. బీసీలకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లిచ్చారు. చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు సబ్సిడీ రుణాలిచ్చి ఆదుకున్నారు. మరీ ముఖ్యంగా కరువు జిల్లా రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్సీలకు వందశాతం, ఇతర వర్గాలకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందజేసి రైతన్నలకు బాసటగా నిలిచారు. వైసీపీ ప్రభుత్వం వాటన్నింటిని రద్దుచేసి కరువు రైతును మరింత అప్పుల ఊబిలోకి నెట్టేలా చేసింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జలకళలు పారించి కరువు రైతన్న కళ్లల్లో ఆనందాన్ని నింపాల్సిన బాధ్యత చంద్రన్న మీపై ఉందన్నది ప్రజల నమ్మకం. ఉరవకొండలో రా... కదలిరా సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో... ఆ ప్రాంతానికి సంబంధించి ఒక విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. 2017లో అప్పట్లో ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జలదీక్ష పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు ఇవ్వాలని అప్పట్లో టీడీపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. హంద్రీనీవా ద్వారా డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేస్తే... జిల్లాలో 1.18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్విచ్చని జగన్ చెప్పారు. టీడీపీ ప్రభుత్వం ఆ పని చేయలేదని, తాను అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఆ పని చేసి చూపిస్తానని జగన్ గొప్పలుపోయారు. అధికారంలోకి రావడం... ఐదేళ్ల పాలన పూర్తికావస్తున్నా.. ఆ హామీ ఇప్పటికీ నెరవేర్చింది లేదు. దీన్నేమంటారు జగనన్నా..? మాట తప్పడం... మడమ తిప్పడం కాదా..? అని ఉరవకొండ రైతాంగం నిలదీస్తోంది. జగన్ ఇచ్చిన ఆ హామీ చంద్రన్న నెరవేరుస్తారనే ఆశలు ఉరవకొండ ప్రజానీకంలో చిగురిస్తున్నాయి.

### చంద్రబాబు పర్యటన షెడ్యూల్ వివరాలివే...

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం ఉరవకొండ నియోజకవర్గంలో నిర్వహించనున్న రా.. కదలిరా బహిరంగ సభకు రానున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఆయన అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 4.00 గంటలకు ఉరవకొండ నియోజకవర్గ కేంద్రానికి సమీపంలోని లత్తవరం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అవుతారు. సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకూ లత్తవరం సమీపంలో ఏర్పాటు చేసిన రా.. కదలిరా బహిరంగ సభలో పార్టీ శ్రేణులు, ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఆ కార్యక్రమం అనంతరం సభా ప్రాంగణానికి సమీపంలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో చంద్రబాబు ఆ రాత్రికి బస చేస్తారు. 28న ఉదయం 9.55 గంటలకు హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లాకు బయలుదేరి వెళ్తారు.

### పయ్యావులది టీడీపీలో మూడు దశాబ్దాల ప్రయాణం..

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్‌ది తెలుగుదేశం పార్టీలో మూడు దశాబ్దాల మైలురాయి చేరుకుంది. 1994లో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుంచి ఉరవకొండ నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో ఓడినా... గెలిచినా... నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యంగా... ముందుకు సాగుతున్నారు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూస్తూ ఒడిదుడుకులను అధిగమిస్తూ ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తూ వస్తున్నారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఆ నియోజకవర్గ ప్రజలు ఓడించినా... గెలిపించినా ఆ నియోజకవర్గ ప్రజల తీర్పును శిరోధార్యంగా భావిస్తూ ముందుకెళ్తున్నారు. ఓడించిన సమయాల్లో కుంగిపోకుండా... గెలిపించిన సందర్భాల్లో పొంగిపోకుండా... నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ధ్యేయమన్న రీతిలో పయ్యావుల మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం సాగుతోందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. టీడీపీలో మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ ప్రజల అభివృద్ధే తన ధ్యేయంగా పయ్యావుల తనదైన ముద్రను చాటుకుంటున్నారు.

### భారీ జనసమీకరణే లక్ష్యం...

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించనున్న రా... కదలిరా బహిరంగ సభకు భారీ జనసమీకరణే లక్ష్యంగా ఆ పార్టీ అనంత జిల్లా ముఖ్య నేతలు సమాయత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గ బాధ్యులు, ముఖ్యనేతలు భారీ జనసమీకరణ విషయంలో ఒక సవాల్‌గా తీసుకున్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి 10 వేల మందిని తరలించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా ముందుకు సాగుతున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో నిర్వహించే రా... కదలిరా బహిరంగసభ జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోవాలనే ధ్యేయంగా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు సమిష్టిగా జన సమీకరణలో నిమగ్నమయ్యారు.

## వైభవంగా సంత్‌సేవాలాల్ జయంత్యుత్సవాలు

**అనంతపురం కల్చరల్, జనవరి 26:** బంజారాల ఆరాధ్య దైవమైన సంత్‌సేవాలాల్ 285వ జయంత్యుత్సవాలను నగరంలో శుక్రవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. అఖిలభారత బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో రెండో రోడ్డులోని బంజారా భవన్ నుంచి చేపట్టిన శాంతి సద్భావనయాత్ర శోభాయమానంగా సాగింది. అంతకుముందు సేవాఘడ్ ప్రధాన కార్యదర్శి, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభకు ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి, తెలంగాణ నుంచి విచ్చేసిన రమేష్ గురూజి, సేవాఘడ్ ట్రస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్, అఖిల భారత సేవా సంఘం బంజారా సేవాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రమణ నాయక్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఈ శాంతి సద్భావనయాత్ర కేవలం బంజారాలకే కాకుండా మొత్తం సమాజానికి ఆధ్యాత్మిక చింతన, ఆచార వ్యవహారాలను తెలియజేసేందుకు దోహదపడుతుందన్నారు. గిరిజనులకే కాక అన్ని సామాజిక వర్గాల వారికి ఆదర్శమూర్తిగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ నిలిచారని కొనియాడారు. సమాజంలో శాంతి నెలకొల్పేందుకు ఏటా గణతంత్ర దినోత్సవం రోజున శాంతిసద్భావన యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అతిథులు జెండా ఊపి శాంతి సద్భావన యాత్రను ప్రారంభించారు. యాత్రముందు బంజారాల సంప్రదాయం ఉట్టిపడేలా వేషధారణలు, నృత్యాలతో సందడి చేశారు. రెండో రోడ్డు నుంచి రైల్వేస్టేషన్, క్లాక్‌టవర్, సప్తగిరి సర్కిల్ మీదుగా నాయక్‌నగర్ వరకు ఈ యాత్ర సాగింది. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శేఖర్‌బాబు, అఖిల భారత బంజారా సేవాసంఘ్ రాష్ట్ర కార్యదర్శి చక్రే నాయక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజినాయక్, బాబూ నాయక్, సేవాఘడ్ ట్రస్టు కోశాధికారి బాలానాయక్, ఉపాధ్యక్షుడు టీఆర్ రంగ్లానాయక్, ఏబీఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌నాయక్, మహిళావిభాగం నాయకురాళ్లు సుగుణబాయి, శివమణిబాయి, బంజారా భవన్ స్థలదాతలు శ్రీనివాస్ శౌరి, హరీష్ శౌరి, ఆలిండియా గిరిజన ఉద్యోగుల సంఘం నాయకుడు అశోక్ నాయక్ పాల్గొన్నారు.



వెండిరథంలో సేవాలాల్ మహరాజ్ ఊరేగింపు



మాట్లాడుతున్న రమేష్ గురూజీ

## ఎంపీడీఓల బదిలీ..

**అనంతపురం విద్య, జనవరి 26:** ఎన్నికల వేళ... ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలువురు ఎంపీడీఓలను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఇతర జిల్లాల నుంచి ఉమ్మడి అనంత జిల్లాకు పలువురిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీరాజ్ కమిషనర్ సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

**ఇతర జిల్లాలకు బదిలీ అయినవారు..**

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 38 మంది ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. ఎంపీడీఓలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, రవిప్రసాద్, మునెప్ప, సాయి మనోహర్, గంగావతి, నరేష్ కిష్ణ, రామారావు, నరేంద్రకుమార్, అలివేలమ్మ, బారెన్ సాహెబ్, సోనీభాయిా, శకుంతల, కొండపన్న సరస్వతి, శివశంకరప్ప, రాబర్ట్ విల్సన్, ఆజాద్, విజయలక్ష్మి, కిరణ్‌మోహన్‌రావు, రఘునాథ్‌గుత్తాను కర్నూలు జిల్లాకు బదిలీ చేశారు. ఎంపీడీఓలు రామచంద్ర, తేజ్యోత్స్న, షకీలా బేగం, విజయ్‌భాస్కర్, నరసింహమూర్తి, శ్రీనివాసులు, లక్ష్మినరసింహులు, ప్రభాకర్,రామక్రిష్ణ, కుళ్లాయిస్వామి, యోగానందరెడ్డి, నిర్మలకుమారి, వెంకట రంగారావు, దివాకర్, సాల్మన్‌ను కడప జిల్లాకు బదిలీ చేశారు.

**అనంతకు వచ్చినవారు...**

ఉమ్మడి అనంత జిల్లాకు కర్నూలు జిల్లా నుంచి నరసింహ మూర్తి, గీతావాణి, అల్లాబకాష్, రాణెమ్మ, రాముడు, కొండయ్య, గౌరిదేవి, ప్రవీణ్‌కుమార్, సుహాసినమ్మ, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, సుబ్బరాజు, విశ్వమోహన్, ఆజామ్ ఖాన్, మణి మంజరి, దశరథ రామయ్య, శివనాగప్రసాద్, కవిత, గోపీకృష్ణ, బంగారమ్మ, మహబూబ్ ఖాన్, మోమన్ కుమార్, వాసుదేవ గుప్తా, వెంగన్న, మహబూబ్ దౌలా, శ్రీనివాసులు, అల్లమరాజు శ్రీనివాసరావు, మంజులవాణి, దాసరి మేరీ, నాగేశాచలరెడ్డి, శోభారాణి, వెంకటేశ్వరరెడ్డి, రమణ, దస్తగిరిని అనంతపురం జిల్లాకు నియమించారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా నుంచి నరసింహరావును అనంతపురం జిల్లాకు నియమించారు.





## పలువురు ఎక్సైజ్ సీఐల బదిలీ

**అనంతపురం అర్బన్, జనవరి 26:** అనంత ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న పలువురు సీఐలు బదిలీ అయ్యారు. మరికొందరు ఇతర జిల్లాల నుంచి ఇక్కడికి బదిలీపై రానున్నారు. అలాగే సత్యసాయి ఏఈఎస్‌గా పనిచేస్తున్న గోవిందనాయక్‌ను చిత్తూరుకు బదిలీ చేశారు. అక్కడ పనిచేసే సహదేవను సత్యసాయి ఏఈఎస్‌గా బదిలీ చేశారు. అనంతపురం జిల్లాలో పనిచేసే నలుగురు ఎక్సైజ్ ఎస్ఐలు, సత్యసాయిలో ఒక ఎస్ఐ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**ఎక్సైజ్ సీఐల బదిలీలు...**

| ఎక్సైజ్ సీఐ | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| కృష్ణమూర్తి | అనంతపురం ఐఎంఎల్ డిపో | కర్నూలు డిపో |
| గురునాథ్‌రెడ్డి | అనంతపురం | చిత్తూరు |
| అన్నపూర్ణ | అనంతపురం ఏసీ విజిలెన్స్ | చిత్తూరు ఏసీ విజిలెన్స్ |
| నరసింహులు | శ్రీ సత్యసాయి | కర్నూలు ఫ్లయింగ్ స్క్వాడ్ |
| వేణుగోపాల్‌రెడ్డి | శ్రీ సత్యసాయి | డిస్టిలరీ (మద్యంతయారీ కేంద్రం) |
| కృష్ణమూర్తి | కర్నూలు ఫ్లయింగ్ స్క్వాడ్ | అనంతపురం ఏసీ విజిలెన్స్ |
| వెంకటేశ్వర్లు | కర్నూలు ఐఎంఎల్ డిపో | శ్రీ సత్యసాయి జిల్లా ఐఎంఎఫ్ఎల్ డిపో |
| గౌరిప్రియ | కర్నూలు ఐఎంఎల్ డిపో | శ్రీ సత్యసాయి ఐఎంఎఫ్ఎల్ డిపో |
| మురళీమోహన్ | తిరుపతి ఐఎంఎల్ డిపో | అనంతపురం ఐఎంఎల్ డిపో |

## జడ్పీలో 12 మందికి ఉద్యోగాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

**అనంతపురం విద్య, జనవరి 26:** జిల్లా పరిషత్ పరిధిలో 12 మందికి కారుణ్య నియామకాల కింద శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఏళ్ల తరబడి కారుణ్య నియామకాలు చేపట్టలేదు. దీనిపై ఈనెల 25న 'కారుణ్యం కరువయ్యింది' శీర్షికతో ఆంధ్రజ్యోతి ఓ కథనం ప్రచురించింది. దీనికి జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీఈఓ వైఖోమ్ నైదియా దేవి స్పందించారు. 12 మందికి ఆఫీస్ సబార్డినేట్స్ (ఓఎస్)గా నియామకాలు ఇచ్చారు. వీరిని జడ్పీ కార్యాలయంతోపాటు అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని పలు ఎంపీడీఓ కార్యాలయాలు, జిల్లా పరిషత్ స్కూళ్లు, అనంతపురం ఆర్‌డబ్ల్యూఎస్ నార్త్ డివిజన్ కార్యాలయాలకు పోస్టింగ్ ఇచ్చారు.


పుట్టపర్తిలోని క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి


పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ భాగ్యరేఖ


పుట్టపర్తి కోర్టుకాంప్లెక్స్‌లో జెండావందనం చేస్తున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి రాకేష్


ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న ఆర్డీఓ రమేశ్‌రెడ్డి


ధర్మవరంలో బైకుర్యాలీ నిర్వహిస్తున్న యోగా అసోషియేషన్ సభ్యులు


ధర్మవరంలోని కాకతీయ పాఠశాలలో జాతీయనాయకుల వేషధారణలో విద్యార్థులు

# ఘనంగా గణతంత్ర వేడుకలు

● వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణాలు, మండలకేంద్రాలు, గ్రామాల్లో సైతం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కోర్టులు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధులను, దేశనాయకులను స్మరించుకున్నారు. పాఠశాలల్లో పలువురు విద్యార్థులు దేశనాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లాస్థాయి అధికారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ధర్మవరంలో గోనుగుంట్ల కార్యాలయం ఎదుట జెండావిష్కరిస్తున్న అనుచరులు


ధర్మవరం కోర్టులో జెండా ఆవిష్కరణలో న్యాయాధికారులు గీతావాణి, శివపార్వతి, రమ్యసాయి


ధర్మవరంలోని సూర్యపాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న పద్మశ్రీ అవార్డుగ్రహీత దళవాయి చలపతిరావు


జాతీయనాయకుల వేషధారణలో ధర్మవరం మండలం గొట్లూరులోని శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు


కొత్తచెరువు తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రామాంజనేయరెడ్డి


ముదిగుబ్బలోని బాలికల పాఠశాలలో 75 సంఖ్య ఆకారంలో కూర్చున్న విద్యార్థినులు


కదిరి కోర్టు వద్ద పతాకావిష్కరణ చేస్తున్న న్యాయాధికారి జయలక్ష్మి


అమడగూరులో విద్యార్థుల ర్యాలీ


కదిరి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ


ఓడీసీలో విజ్ఞాన్ పాఠశాల విద్యార్థుల ర్యాలీ


తనకల్లు మండలం బాలసముద్రంలో జెండా వందనం


నల్లమాడ తహసీల్దార్ కార్యాయంలో..


నంబులపూలకుంట ఎంపీడీఓ కార్యాలయంలో..


బుక్కపట్నం అటవీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డీఎఫ్ఓ

## వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేయాలి


బైక్‌ర్యాలీని నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

**పుట్టపర్తిరూరల్, జనవరి 26:** రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేయాలని వామపక్షనాయకులు, ఏపీరైతుసంఘం ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు వ్యయసాయాన్ని దూరం చేయాలనే దురాలోచనతో ప్రభుత్వాలు అనేక రకాల చట్టాలను ప్రవేశపెడుతున్నాయన్నారు. రైతుల భూములను పరిశ్రమల పేరుతో కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించాలనే ఆలోచనతో రైతులకు వ్యతిరేకంగా చేసిన నల్లచట్టాలను వెంటనే రద్దుచేయాలన్నారు. అదేవిధంగా రైతుల రుణమాఫీ చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేయాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని,హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలోని 32 చెరువులకు నీరు నింపాలని కోరారు. ర్యాలీలో ఏపీరైతుసంఘం నాయకులు కాటమయ్య, జిల్లాప్రధానకార్యదర్శి జేవీ రమణ, జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సీఐటీయూ నాయకుడు ఇంతియాజ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేసు, రైతు సంఘం జిల్లా నాయకులు మహదేవ్, కమతంకాటమయ్య, మారుతి, చలపతి, గోవిందరెడ్డి, శ్రీనివాసులు ట్రేడ్‌యూనియన్ నాయకులు ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు, కొత్తచెరువు,పుట్టపర్తి, బుక్కపట్నం రైతులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలి

**కదిరిఅర్బన్, జనవరి 26:** కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని పట్టణంలోని సీఐటీయూ, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లానుంచి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను సవరించిందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసింహులు, జగన్మోహన్, రామమోహన్, మున్సిపల్ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, తిరుపాల్, బాలక్రిష్ణ, జనార్ధన్, రైతు సంఘం నాయకుడు సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంద అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

**తనకల్లు, జనవరి 26:** మండలంలోని కొక్కంటి క్రాస్‌లో గల సరస్వతీ విద్యామందిరం విద్యార్థులు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వంద అడుగుల జాతీయ జెండాను పురవీధుల్లో ప్రదర్శించారు. అలాగే మానవహారంగా ఏర్పడి భారత్‌మాతీకీ జై అంటూ నినాదాలు చేశారు. జాతీయ నాయకుల వేషధారణలతో పలువురు విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సనత్‌కుమార్, కరెస్పాండెంట్ నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాము కాటుతో ఎద్దు మృతి

**తనకల్లు, జనవరి 26:** మండలంలోని గుంజువారిపల్లి గ్రామంలో ఆంజనేయులుకు చెందిన కాడెద్దు పాటుకాటుకు గురై మృతి చెందింది. ఆంజనేయులు తన కాడెద్దులను శుక్రవారం ఉదయం వ్యవసాయ పొలంలో కట్టేసి ఇంటికి వచ్చాడు. సాయంత్రం వాటిని ఇంటికి తోలుకొచ్చి నీరు తాపించగా.. ఓ ఎద్దు ఉన్నఫలంగా కింద పడిపోయింది. రైతు పరిశీలించగా.. కాలికి పాము కాటు వేసినట్లు గుర్తులు కనిపించింది. వెంటనే పశువైద్యాధికారి శ్రీహరినాథ్‌రెడ్డికి సమాచారమివ్వగా.. ఆయన వచ్చి పరిశీలించి ఎద్దు మృతిచెందినట్లు నిర్ధారించారు. రూ.70వేలు విలువ చేసే ఎద్దు మృతి చెందడంపై రైతు ఆవేదన చెందారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థలు ఆదుకోవాలని కోరారు.

## రేపు కాంగ్రెస్‌లోకి మధుసూదన్ రెడ్డి చేరిక

**అమడగూరు, జనవరి 26:** మండలంలోని ఎ.కొత్తపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు దాదారెడ్డి మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి చేరనున్నారు. ఈనెల 28వ తేదీన అనంతపురంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లోకి చేరనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిర్భావం నుంచి వైసీపీ కోసం ఎంతో కష్టపడి పనిచేశానని, అయితే గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు. సీఎం జగన్ రెడ్డి విధి విధనాలు నచ్చక ఆ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనతో పాటు తన వర్గీయులు కూడా కాంగ్రెస్‌లోకి చేరుతున్నట్లు తెలిపారు.

## టీడీపీ నాయకుడి మృతికి కందికుంట నివాళి

**కదిరి, జనవరి 26:** పట్టణంలోని టీడీపీ నాయకుడు తెలికె ఆంజనేయులు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ వెంటనే వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. కందికుంట వెంట రజక సంఘం, టీడీపీ నాయకులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ముదిగుబ్బ, జనవరి 26:** మండలంలోని రాళ్లఅనంతపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం కలగనుందని ట్రాన్స్‌కో ఏఈ శివతేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 108లో మహిళ ప్రసవం

**ఓబుళదేవరచెరువు, జనవరి 26:** మండలంలోని గౌనిపల్లికి చెందిన మహిళ 108 వాహనంలో శుక్రవారం ప్రసవించింది. గౌనిపల్లికి చెందిన ప్రసాద్ భార్య బి. మధుకు పురిటినొప్పులు అధికమయ్యాయి. వెంటనే కుటుంబసభ్యులు ఆమెను తీసుకుని 108 వాహనంలో కదిరికి బయలుదేరారు. అయితే మార్గంమధ్యలో ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ హరినాథ్, సిబ్బంది సనావుల్లా తెలిపారు.

# ఇక నుంచి ప్రజల్లోనే ఉండాలి..

● ఎన్నికలు ఎంతో దూరం లేవు

● టీడీపీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ సూచన


కార్యకర్తలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, జనవరి 26:** ఎన్నికలు ఇంక ఎంతో దూరం లేవని, ఇక నుంచి నిత్యం ప్రజల్లోనే ఉండాలని టీడీపీ శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన నాయకులు, కార్యకర్తలు, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇప్పటివరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఎన్నిప్రాంతాల్లో జరిగింది, ఇంకా ఎక్కడెక్కడ జరగలేదన్న వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీతోపాటు ఇతర ప్రచార కార్యక్రమాల్ని వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని, ఎవరూ ఏమరుపాటుగా ఉండకూడదని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల్ని తెలుసుకోవాలని, అధికారంలోకి వచ్చాక తప్పక పరిష్కరిస్తామని భరోసా ఇవ్వాలని చెప్పారు. అలాగే తుది ఓటరు జాబితా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. టీడీపీ సానుభూతి ఓట్లను ఏవైనా తొలగించారా అన్నదానిపై ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్నారు. ఏ చిన్నపొరపాటు ఉన్నా సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమస్య పెద్దదైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరోవైపు టీడీపీలోకి చేరాలని చాలా మంది చూస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి వెంటనే పార్టీలోకి తీసుకువచ్చే కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు


టీడీపీలోకి చేరిన తనకల్లు మండల మైనార్టీలతో కందికుంట


పుట్టపర్తిలో టీడీపీలోకి చేరిన చిరువ్యాపారులతో పల్లె

**తనకల్లు, జనవరి 26:** మండలంలోని టి.సదుం గ్రామానికి చెందిన 25 మైనార్టీ కుటుంబాల వారు శుక్రవారం వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. కదిరి పట్టణంలోని నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ నివాసంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కందికుంట కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు టీడీపీ గెలుపుకోసం సైనికుల్లా కృషి చేయాలని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. చేరినవారిలో అబూబకర్, సిద్దిక్, ఖలందర్, కాలేషా, షెక్షావలి, ఖాదర్‌వలి, బషీర్, బాబా, సమీర్, సలీం, దాదా ఖలందర్, షామీర్, ఇందుల్లా, మౌలా, ముస్తాపా, మస్తాన్, షబ్బీర్, షంషాద్, సలీం, వలీ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండలకన్వీనర్ తొట్లి రెడ్డిశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్‌నాయుడు, మల్లికార్జున, విదురశేఖర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సయ్యద్‌వలి, శ్రీధర్‌రెడ్డి,షబ్బీర్, మల్లెపూల రవి, షబ్బీర్, వాల్మీకి శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

**కదిరిఅర్బన్:** మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. పట్టణంలోని నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ నివాసంలో.. పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కందికుంట కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరినవారిలో ఆనంద్, రవీంద్రనాయక్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్‌బాబు, చిన్ననాయుడు పాల్గొన్నారు.

### మాజీ కౌన్సిలర్ చేరిక

**కదిరి:** పట్టణంలోని 14వార్డు మాజీ కౌన్సిలర్ జిలాన్ టీడీపీలో చేరారు. నాయకుడు పీవీ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ నివాసంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కందికుంట ఆయనకు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతోపాటు పలువురు యువత పార్టీలో చేరారు.

**పుట్టపర్తి:** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో పలువురు చిరువ్యాపారులు టీడీపీలోకి చేరారు. చేరినవారికి పల్లె కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీరామునాయక్, బొమ్మయ్య, రామాంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో లీడర్ షిప్ సదస్సు

**పుట్టపర్తి, జనవరి 26:** పట్టణంలోని ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాల్లో శుక్రవారం శ్రీసత్యసాయి నేషన్ లీడర్ షిప్ సదస్సును నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్‌పాండే మాట్లాడుతూ.. సత్యసాయి తన ప్రేమ, సేవలు, బోధనలతో ఎంతోమంది జీవితాలకు శాంతిమార్గం చూపించారన్నారు. విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండి, శాంతిస్వభావంతో ముందుకు వెళ్లే వ్యక్తి లీడర్ కాగలరన్నారు. ప్రతిఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. ట్రస్టు సభ్యులు చక్రవర్తి, వివిధరాష్ట్రాలకు చెందిన సేవాదళ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసమ్మతి వర్గంపై ఫిర్యాదు

**పుట్టపర్తి, జనవరి 26:** నియోజకవర్గంలో టీడీపీలో అసమ్మతి నాయకులు చేస్తున్న విషప్రచారంపై పలువురు నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడికి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల కన్వీనర్లు, మున్సిపాలిటీ కన్వీనర్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి పరిస్థితిని వివరించారు. మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలు, కార్యకర్తల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. కొంతమంది అసమ్మతి నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వివరించారు.

## బస్సుయాత్ర పోస్టర్ల విడుదల

**ధర్మవరం, జనవరి 26:** టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో త్వరలో టెక్కలి నుంచి కుప్పం వరకు జరిగే కార్మికచైతన్య బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్లను పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పరిటాలశ్రీరామ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కార్మికచైతన్య బస్సు యాత్రకు ప్రజలు పెద్దఎత్తునతరలివచ్చి విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, ఉపాధ్యక్షుడు బాలాంజనేయులు, ప్రధానకార్యదర్శులు సాయి, బొట్టుకిష్ట, సురేశ్‌బాబు, మందలనూరి, టీడీపీ నాయకులు చింతలపల్లిమహేశ్‌చౌదరి, మద్దిలేటి,పోతుకుంట లక్ష్మన్న, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ టోర్నీ విజేతలు ధర్మవరం జట్లు

**ధర్మవరంరూరల్, జనవరి26:** ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆత్మీయ ట్రస్టు సౌజన్యంతో అండర్-14 బాలబాలికలకు ఉమ్మడి జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌ను గత మూడురోజులనుంచి పట్టణంలోని బాలుర జూనియర్‌కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన ఫైనల్ టోర్నీలో.. బాలికల విభాగంలో ధర్మవరం జట్టు, మాంటిస్సోరి జట్టు తలపడ్డాయి. ధర్మవరం జట్టు విజేతగా నిలిచింది. అదేవిధంగా బాలుర విభాగంలో ధర్మవరం జట్టు, అనంతపురం ఎస్ఎస్‌బీఎన్ జట్టు తలపడగా.. ధర్మవరం జట్టు విజేతగా నిలిచింది. పట్టణ సీఐ సుబ్రమణ్యం, ఆత్మీయట్రస్టు ఛైర్మన్ శెట్టిపిజయచంద్రారెడ్డి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు

**అమడగూరు, జనవరి 26:** మండలంలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులు, అధికారులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్నారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో వారు అవార్డులు అందుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ విజయభాస్కర్, ఏపీఓ అమరావతి, బాలుర హాస్టల్ వార్డెన్ క్రిష్ణానాయక్, హౌసింగ్ ఏఈ సుదర్శన్‌యాదవ్, సర్వేయర్ దర్శన్‌రెడ్డి కలెక్టర్ అరుణ్‌బాబు చేతులమీదుగా అవార్డులు, ప్రశాంసాపత్రాలు పొందారు.

**ఓబుళదేవరచెరువు:** మండలంలో ఎస్ఐగా కె. మల్లికార్జునరెడ్డి, హాస్టల్ వార్డెన్‌గా మహబూబ్‌బాషా ప్రశంసాపత్రం అందుకున్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఎస్ఐతోపాటు హెచ్‌డబ్ల్యు అవార్డులు అందుకున్నారు.

**తాడిమర్రి:** మండలంలో ఎస్ఐ నాగాస్వామి, ఎంపీడీఓ విజయలక్ష్మి కలెక్టర్ చేతులమీదుగా ప్రశాంసాపత్రం అందుకున్నారు. అలాగే డీఈఓ మీనాక్షి చేతులమీదుగా ఎమ్మార్సీ కంప్యూటర్ ఆపరేటర్ ముంటిమడుగు కిరణ్ అవార్డు అందుకున్నారు.

**పుట్టపర్తి:** రోడ్డు రవాణా సంస్థలో ఉత్తమసేవలందించినవారికి కలెక్టర్ ప్రశంసాప్రతాలు అందజేశారు. ఇందులో డీపీటీఓ మధుసూదన్, సిబ్బంది షాషావలి, రామక్రిష్ణారెడ్డి, అసిస్టెంట్ బాలరాజు, డీఎంఈ శ్రీనివాసులు, మెకానిక్ ఇర్షాద్, కండెక్టర్లు రమేష్, ప్రభావతి, ప్రభాకర్, డ్రైవర్లు బీఎస్ వాసు, నరసప్ప ఉన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవించాలి: రిటైర్డ్ డీజీపీ


జేవీఎం పాఠశాలలో మాట్లాడుతున్న రిటైర్డ్ డీజీపీ జేవీ రాముడు

**తాడిమర్రి, జనవరి 26:** భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని రిటైర్డ్ డీజీపీ జేవీరాముడు అన్నారు. మండలంలోని నారసింపల్లి జేవీఎం ఆర్డీఎఫ్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని పలు విషయాలను తెలియజేశారు. తర్వాత జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కంచే వరకు సమ్మె కొనసాగిస్తాం


అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నాయకులు

**పుట్టపర్తి, జనవరి 26:** తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని డీఆర్‌డీఏ, ఐకేపీ ఉద్యోగుల జేఏసీ నాయకులు డీపీఎం రమణప్ప, ఏపీఎం నారాయణ, సీసీలు రామమోహన్, శంకర్, సూర్యనారాయణ, గోపాల్ స్పష్టం చేశారు. వారు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని గణేష్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఉద్యోగభద్రత కల్పించాలని, పదవీవిరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, కారుణ్యనియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తర్వాత మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, వినతిపత్రాలు అందించారు.

## త్రివర్ణ పతాక అలంకరణలో త్రిలింగేశ్వరుడు


తివర్ణపతాక అలంకరణలో దర్శనమిస్తున్న త్రిలింగేశ్వరుడు

**ధర్మవరంరూరల్, జనవరి 26:** పట్టణంలోని బసవన్నకట్ట వీధిలో వెలసిన పురాతన త్రిలింగేశ్వరుడు త్రివర్ణపతాకం అలంకరణలో శుక్రవారం దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు రామవశర్మ గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారిని త్రివర్ణ పతాక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు.

## హౌసింగ్ కార్యాలయం వద్ద ఎగరని త్రివర్ణ పతాకం


హౌసింగ్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేయని దృశ్యం

**నల్లమాడ, జనవరి 26:** దేశ వ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటే.. మండలకేంద్రంలోని హౌసింగ్ కార్యాలయంలో మాత్రం జరపలేదు. గణతంత్ర వేడుకల సందర్భంగా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయకపోవడంతో ప్రజలు ఏదేమిటని చర్చించుకున్నారు. కార్యాలయంలో సిబ్బంది అందరూ విధులు నిర్వహిస్తున్నారని, అయితే ఏడాదికి ఒకసారి వచ్చే గణతంత్ర వేడుకలను ఎందుకు జరపలేదోనని నిట్టూర్చారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

జిల్లా పరిధిలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని ఎంపీడీఓ, పోలీసు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన నాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. పెనుకొండలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. రొద్దంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీకే పార్థసారథి జెండాను ఆవిష్కరించారు. సవిత ఆమె కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. మడకశిరలో నాయకులు తిప్పేస్వామి, మద్దనకుంట ఈరన్న జెండాను ఆవిష్కరించారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్


పెనుకొండలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సబ్‌కలెక్టర్ అపూర్వభరత్


రొద్దంలోని టీడీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి


మడకశిరలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిరలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న...



పెనుకొండలో సవిత, టీడీపీ నాయకులు


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పెనుకొండలోని శాంతినికేతన్ విద్యార్థులు


హిందూపురం నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ఇస్తున్న యాజమాన్యం


గోరంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో...


హిందూపురంలో పాంచజన్య విద్యార్థుల విన్యాసాలు


జ్ఞానజ్యోతి పాఠశాలలో...


రొద్దంలో తహసీల్దార్ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు


స్వాతంత్ర్యం కోసం గాంధీజీతో కలిసి పోరాటం చేసిన కల్లూరు సుబ్బారావు గృహంలో జెండా ఆవిష్కరణ


గోరంట్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రంగనాయకులు

## 250 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ



**లేపాక్షి, జనవరి 26:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఓరియంటల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 250 అడుగుల జాతీయ జెండాతో లేపాక్షి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల వద్ద నుంచి నంది విగ్రహం వరకు ర్యాలీ చేశారు.

# ప్రజల తిరుగుబాటు ఊహించి తప్పుకుంటానంటున్నాడు

### సీఎం జగన్‌పై జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి



**పెనుకొండ, జనవరి 26:** ప్రజా తిరుగుబాటును ఊహించి జగన్‌రెడ్డి తాను తప్పుకుంటానంటూ కథలు చెబుతున్నాడని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే దిగిపోవడానికి ఎంతమాత్రం ఆలోచించనని జగన్‌రెడ్డి అనడాన్ని చూస్తే ఆయనలో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. తన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి ముందే ఈ మాటలు చెబుతున్నాడన్నారు. ఐదేళ్లుగా ప్రజలను, ప్రజా వనరులను దోచుకున్నాడన్నారు. దాదాపు రూ.4లక్షల కోట్లు వరకు దాచుకున్నాడని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి అంటూ మరోవైపు దాదాపు రూ.10లక్షల కోట్లుకు పైగా అప్పులు తెచ్చాడన్నారు. ఈ రోజు అప్పు పుట్టకుంటే జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చాడని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకురాలేదన్నారు. వచ్చిన వారిని కూడా తరిమేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో నిన్ను ప్రజలే అధికారం నుంచి దింపి ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# మా భూములు ఇప్పించండి

### కళ్లకు గంతలు కట్టుకుని దళిత రైతుల నిరసన

**లేపాక్షి, జనవరి 26:** కలెక్టర్‌గారూ మా భూములు మాకు ఇప్పించాలని కొండూరు, కొర్లకుంట, దళిత రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ముందు మోకాళ్లపై నిలబడి కలెక్టర్ భూములు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుశలవ సంస్థ దళితుల భూములను కబ్జా చేసిందన్నారు. వారికి మద్దతుగా స్థానిక తహసీల్దార్ బాబు, ఇతర అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్నిరోజులుగా తాము నిరసన వ్యక్తం చేస్తున్నా కలెక్టర్ సైతం స్పందించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా దళితుల భూములను కుశలవ ఆర్గానిక్ సంస్థకు కేటాయించిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొండూరు, కొర్లకుంట, దళిత రైతులు పాల్గొన్నారు.


మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

# పట్టు మార్కెట్‌లో వసతుల లేమి

### ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, రైతులు

**హిందూపురం అర్బన్, జనవరి 26:** రాష్ట్రంలోనే హిందూపురం పట్టు మార్కెట్ చాల పెద్దది. ప్రతి రోజు హిందూపురం మార్కెట్‌కు 5 టన్నుల నుంచి 8 టన్నుల వరకు పట్టు గూళ్లు వస్తుంటాయి. కోట్లలో లావాదేవీలు జరుగుతుంటాయి. అయితే ఇంత పెద్ద మార్కెట్‌లో రైతులకు గాని, రీలర్లు కానీ సరైన వసతులు లేవు. పురుషులైతే ఏదోలా కాలకృత్యాలు తీర్చుకుంటారు. అదే మహిళలు పట్టుగూళ్లు తీసుకుని మార్కెట్‌కు వస్తే వారి అవస్థలు వర్ణనాతీతం. 1985లో అప్పటి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఇక్కడ పట్టు ఎక్కువగా పండిస్తున్నన్నారని గ్రహించి పట్టుగూళ్ల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. అప్పటికి అనుకూలించే విధంగా సిద్ధం చేశారు. తరువాత కాలంలో పట్టు రైతులు మరింతగా పెరిగారు. నిత్యం వందలాది మంది మార్కెటు వస్తుంటారు. ముఖ్యంగా హిందూపురం నుంచే కాక పరిసర ప్రాంతాల నుంచి కూడా రైతుల వస్తుంటారు. కల్లుమర్రి, మడకశిర, అగలి, రొళ్ల, అమరాపురం, గుడిబండ, పెనుకొండ, ధర్మవరం లేపాక్షి, చిలమత్తూరు తదితర ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఇంకా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా వస్తుంటారు. తెల్లవారే సరికి మార్కెట్‌కు చేరుకోవాలని దూరప్రాంత రైతులు రాత్రికే పట్టుగూళ్ల మార్కెట్‌కు వస్తుంటారు. వారు నిదిరించడానికి సరైన వసతి లేకపోవడంతో పట్టు తీసుకొచ్చిన బోరా సంచులనే చాపలుగా వినియోగిస్తూ అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా బాత్‌రూంలు లేవు. నీటి వసతి లేదు. ఇక మహిళా రైతులు వస్తే వారి పరిస్థితి చాల ఇబ్బందికరంగా ఉంటుంది. వర్షం వస్తే వర్షం నీరంతా మార్కెట్‌లోకి చేరి వ్యాపారులకు, రైతులకు ఇబ్బంది కరంగా మారుతుంది. ఈ నేపథ్యంలో తమకు సరైన వసతులు కల్పించాలని వ్యాపారులు, రైతులు కోరుతున్నారు.


మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు

### వసతులు కల్పించాలి



మార్కెట్‌కు వస్తున్న తమకు సరైన వసతులు కల్పించాలి. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన వసతులు కల్పిస్తే మరింత బాగుంటుంది. ఇక పట్టు రైతులను కూడా ప్రభుత్వం పట్టించుకోవాలి. గూళ్ల తయారవటానికి దాదాపు నెల రోజుల పడుతుంది. ప్రస్తుతం మహిళలకు రూ. 400, పురుషులకు రూ. 600 కూలీ ఇస్తున్నాం. నేను 200 మట్టి మేపుతున్నాను. ఒకటిన్నర క్వింటాల్ దిగుబడి వచ్చింది. ఖర్చులు దాదాపు రూ. 50 వేల వరకు వచ్చాయి. మంచి ధర వస్తే తప్ప నా కష్టానికి ప్రతిఫలం దక్కదు.

- వెంకటేష్, రైతు, కల్లుమర్రి

### పట్టు రైతులను ఆదుకోవాలి



ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడంలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో వంద మట్టి మేపాలంటే విపరీతంగా ఖర్చులు వస్తున్నాయి. కూలీలు చాలా అవుతున్నాయి. కిలో రూ.400పైన ధర దక్కితేనే రైతుకు కాస్తో కూస్తో వస్తుంది. లేదంటే చేసిన శ్రమ అంతా వృథా అవుతుంది. అప్పులు మిగులుతాయి. దీనికి తోడు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇవ్వాల్సి ఇన్‌సెంటివ్స్ రూ.67 కోట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులను కలిశాం.

- సిద్దారెడ్డి, పట్టురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

## రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయాలి

**హిందూపురం అర్బన్, జనవరి 26:** భారతరాజ్యాంగాన్ని పాలకులు సక్రమంగా అమలు చేయడంలేదని బీఎస్పీ నాయకులు విమర్శించారు. శుక్రవారం గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బీఎస్పీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్వేచ్ఛ, స్వాతంత్ర్య, రాజకీయ, సమానత్వ హక్కులను కల్పించిందన్నారు. అయితే పాలకులు వాటిని సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టుకున్నది బీఎస్పీ మాత్రమే అన్నారు. బహుజనులకు న్యాయం జరిగేది బీఎస్పీతోనే అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు, నియోజకవర్గ అధ్యక్షుడు నాజీమ్ బాషా, జిల్లా కోశాధికారి హరికుమార్ పాల్గొన్నారు.

## దళితుల ధర్నా

**పావగడ, జనవరి 26:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు అవమానం చేశారని దళిత సంఘాల నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి సాంఘీక సంక్షేమ శాఖ, మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల తరపున ఎటువంటి అలంకరణ చేయలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ప్రతి కార్యాలయంలోను గణతంత్ర వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా అలంకరణ చేశారని, అయితే పావగడలో అధికారులు ఉదయం 9 గంటలైనా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఇది అంబేడ్కర్‌ను అవమానించమేనని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## సద్భావనా యాత్రను విజయవంతం చేద్దాం

**పెనుకొండ రూరల్, జనవరి 26:** సేవాలాల్ మహరాజ్ శాంతి సద్భావనా యాత్ర అనంతపురంలో ఫిబ్రవరి 10న జరగనుందని, దీనిని విజయవంతం చేద్దామని ఏబీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని గిరిజనులు తరలివచ్చి యాత్రను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హనుమంతునాయక్, ముత్యాలునాయక్, లక్ష్మానాయక్, రాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడికి పరామర్శ

**గోరంట్ల, జనవరి 26:** జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సురేష్ సోదరుడు కుమార్(30) అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే పార్థసారథి శుక్రవారం నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు పరామర్శించారు. అదేవిధంగా రజక సంఘం రాష్ట్ర నాయకుడు తెలికే ఆంజనేయులు మృతిచెందడంపట్ల టీడీపీ రజక సాధికారిత సమితి రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. కదిరికెళ్లి ఆంజనేయులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

**రొద్దం:** రిటైర్డ్ లైన్‌మన్ వెంకటస్వామి (70) అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నరసింహులు, పెనుకొండ నియోజకవర్గ టీడీపీ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు హరీష్, కన్వీనర్ నరహరి, ఉన్నారు.

## అశోక్‌బాబుకు ఎమ్మెల్యే లేఖ

వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్

**మడకశిరటౌన్, జనవరి 26:** నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్‌కు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి బహిరంగ లేఖను రాసినట్లు ఆ పార్టీ నాయకుల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఆ లేఖ వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది. కేవలం ఐదారుగురు అసమ్మతి నాయకుల మాటలు విని పార్టీకి నష్టం కలిగించే విధంగా చర్యలు తీసుకోవద్దని లేఖలో పేర్కొన్నారు. గురువారం మడకశిర ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారని, ముందుగా తనకు సమాచారం ఇవ్వలేదని, తాను విజయవాడలో ఉన్నానని ప్రస్తావించారు. కొన్ని గంటల ముందు సమావేశం విషయం తెలిపారన్నారు. తాను సమావేశానికి రాకూడదని భావిస్తూ తనకు ఆ మేరకు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. తాను లేకుండా సమావేశం జరపడం ఎంతవరకు న్యాయం అంటూ ప్రశ్నించారు. దళిత వర్గానికి ఏమి సందేశం పంపాలని అనుకొన్నారో తెలియజేయాలని కోరారు. అసమ్మతి నాయకులు మీపక్కన కూర్చొని నన్ను విమర్శిస్తున్నా మీరు ఏమాత్రం వారించలేదని, ముగ్గురు జడ్పీటీసీలు, ముగ్గురు ఎంపీపీలు, 55 మంది ఎంపీటీసీలు, నలుగురు సింగిల్‌విండో అధ్యక్షుడు ఇలా అనేక మంది రాకపోయినా సమావేశాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. దళితుడినైన నన్ను అవమానించినా పర్వాలేదు అని జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించాలని ఆ లేఖలో కోరారు.

## వాటర్‌ప్లాంట్ వితరణ


వాటర్ ప్లాంటును అందజేస్తున్న పూర్వ విద్యార్థి రాఘవేంద్రరెడ్డి

**గోరంట్ల, జనవరి 26:** మండలంలోని బూదిలి ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం పూర్వ విద్యార్థి రాఘవేంద్రరెడ్డి మినరల్ వాటర్ ప్లాంటును సమకూర్చాడు. శుక్రవారం వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. బూదిలిలోని ఉన్నతపాఠశాలలో 1991-92లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఇటీవల సమావేశమయ్యారు. ఆ సమయంలో విద్యార్థులకోసం వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. దీంతో నారసింపల్లికి చెందిన పైయ్యాల రాఘవేంద్రరెడ్డి రూ.70వేలు విలువ చేసే మినరల్‌వాటర్ ప్లాంటును ఏర్పాటు చేశారు. దీంతో ప్రధానోపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాఘవేంద్రరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోతుల పురుషోత్తమరెడ్డి, నజుండ, విజయ కుమార్, రామక్రిష్ణ, శివశంకర్, సర్పంచ్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## రోడ్లకు మరమ్మతులు

**పెనుకొండ రూరల్, జనవరి 26:** మండలంలోని కోనాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించినట్లు పీఓ శంకర్ నాయక్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన శిబిరంలో గ్రామంలోని గుంతలమయమైన రోడ్లకు మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మారుతి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## 365 మందికి ఉచిత చికిత్స

**గోరంట్ల, జనవరి 26:** పట్టణంలోని షాదీమహల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ద్వారా 365 మంది రోగులకు శుక్రవారం చికిత్సలు అందించారు. గోరంట్లకు చెందిన టీడీపీ మైనార్టీ యువనాయకుడు ఉమ్మర్‌ఖాన్ ఏర్పాటు చేసిన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి ప్రారంభించారు. అనంతరం వైద్యులు రోగులకు చికిత్సలు చేశారు.

## యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

**అగళి, జనవరి 26:** మండల యూత్‌కాంగ్రెస్ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు కన్వీనర్ లోకేశ్ తెలిపారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అశ్వత్, కార్యదర్శులుగా నరసింహప్ప, హెచ్‌డీ నరసింహప్ప, లక్ష్మీకాంత్, వెల్డింగ్ నరసింహప్ప, హనుమంతరాయప్ప, బీవీగౌడ, బీసీసెల్ అధ్యక్షుడిగా నర్సేగౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా అగళి సన్నప్ప, ప్రధాన కార్యదర్శులుగా చిక్కప్పయ్య, మారుతి, నర్సప్ప, రంగనాథ్, తిప్పేస్వామి, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా చంద్రనాయక్‌ను ఎంపికచేయడం జరిగిందన్నారు. మైనార్టీ అధ్యక్షుడిగా జిక్రియసాబ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నింగమ్మ, రాజ్‌కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా భీమరాజ్, ఎన్ఎస్‌యూసీ అధ్యక్షుడిగా రంగనాథ్, బలిజ సంఘం అధ్యక్షులుగా రేణుకేశ్వరిని నియమించినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మడకశిర రూరల్ జనవరి 26:** మండలంలోని గోవిందాపురం గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో బేగార్లపల్లి గ్రామానికి చెందిన ఉగ్రనరసంహప్ప (59) మృతి చెందగా మరి కొరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ లోకేశ్ తెలిపారు. బేల్దారి ఉగ్రనరసంహప్ప జీవనం సాగిస్తున్నాడన్నారు. కూలీలు రత్నమ్మ, మూర్తి లతో ఉగ్రనరసింహప్ప గోవిందాపురంలో ఇంటి పనులు ముగించుకుని సాయంత్రం ద్విచక్రవాహనంలో మడకశిరకు వస్తుండగా మడకశిర నుంచి వస్తున్న కారును గోవిందాపురం మలుపు వద్ద ఢీకొట్టడం జరిగిందని పేర్కొన్నారు. ద్విచక్రవాహనంలో వెళ్తున్న ముగ్గురికి తీవ్రగాయాలు కాగా వారి వెంటనే 108 వాహనంలో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ఉగ్రనరసంహప్ప మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### యువకుడు...

**మడకశిర రూరల్:** మండల సరిహద్దు గ్రామం చంద్రబావి వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హరేసముద్రం గ్రామానికి చెందిన నరసింహమూర్తి (29) అక్కడిక్కడే మృతి చెందాడు. నరసింహమూర్తి ద్విచక్రవాహనంలో చంద్రబావి వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బ్యారికేడ్‌కు ఢీ కొని అక్కడిక్కడే మృతి చెందాడు. కర్ణాటక పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు.

## భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య

**హిందూపురం, జనవరి 26:** మండలంలోని అప్పలకుంటలో భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు అప్‌గ్రేడ్ ఎస్ఐ అబ్దుల్ ఆజాద్ తెలిపారు. అప్పలకుంటకు చెందిన శ్రీకాంత్‌తో కర్ణాటకకు చెందిన వెంకటలక్ష్మికి నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. కొద్ది రోజులు సంసారం సాఫీగా సాగింది. తరువాత భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. భర్త బయటకు వెళ్లిన వెంటనే వెంకటలక్ష్మి ఇంటిలో పైకప్పునకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు భర్తకు సమాచారం ఇచ్చారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**పెనుకొండ రూరల్:** మండలంలోని మంగాపురంలో అక్రమంగా విక్రయిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ దాదాపీర్ తెలిపారు. శుక్రవారం మంగాపురానికి చెందిన రామక్రిష్ణా నాయక్ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి అతని వద్ద నుంచి 58 టెట్రాప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, కేసునమోదుచేసి కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.